# తెహెల్కా

జాతీయ తెలుగు దినపత్రిక


ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 94 | సోమవారం, 11 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-





జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 11న జరుపుకుంటారు. శాస్త్ర సాంకేతిక రంగంలో పురోగతికి దోహదపడిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఇంజనీర్లకు నివాళు లర్పించడం దీని లక్ష్యం. భారత్ 1998 మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అణు పరీక్షను విజయ వంతంగా నిర్వహించింది. ఈ విజయానికి గుర్తుగా మరుసటి ఏడాది 1999 మే 11న మొదటి సారిగా జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని జరుపుకున్నారు.



## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు

# శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ



**తేహేల్కా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు ఇవి: హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి 2లో..

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు

# ఆ పెద్ద మనసుతో సహకరించండి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి




**తేహేల్కా:** తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని 2లో..

## తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్





- తన పేషీలో కీలక అధికారులను నియమించుకున్న సీఎం విజయ్
- ప్రమాణ స్వీకారం తర్వాత సీఎం కార్యాలయంలో కీలక నియామకాలు
- ముఖ్యమంత్రికి ప్రధాన కార్యదర్శిగా పి. సెంథిల్ కుమార్ నియామకం
- రెండో ప్రత్యేక కార్యదర్శిగా జి. లక్ష్మీ ప్రియకు బాధ్యతలు
- సీఎం కుర్చీలో కూర్చోబోయే ముందు భావోద్వేగానికి గురైన విజయ్

**తేహేల్కా:** తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే ఆయన తన కార్యాలయంలో (సీఎంఓ) కీలక నియామకాలు చేపట్టారు. ఇద్దరు సీనియర్ ఐఏఎస్ 2లో..

# తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు..

## అధికారంలోకి వస్తాం: మోదీ

**తేహేల్కా:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పార్టీ తొలిసారి అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామనే నమ్మకం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ



## గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది



**తేహేల్కా:** తెలంగాణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పుడు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచిస్తున్నారని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.

**అభివృద్ధి చేసింది మేమే.. సమాధానం చెప్పండి!**

తెలంగాణ అభివృద్ధిలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాత్రను వివరిస్తూ కిషన్ రెడ్డి కీలక గణాంకాలను వెల్లడించారు. గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఏకంగా రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా 5 వందేభారత్ రైళ్లు, 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి, అలాగే 3 బుల్లెట్ ట్రైన్స్ 2

## ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ



**తేహేల్కా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.

**లేఖకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...**

1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ 2

# నాపై దుష్ప్రచారం చేస్తున్నారు..

## వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్



**తేహేల్కా:** జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. 2లో..



## తెలంగాణపై బీజేపీది

# సవతి తల్లి ప్రేమ

**తేహేల్కా:** తెలంగాణపై మొదటి నుంచి బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు తీసుకువచ్చిన నిధులు ఎంతో బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాగానే ఏడు మండలాలను ఆంధ్రాకు కేటాయించారని విమర్శించారు. → 2లో..

## ప్రధానిపై టీబీజేపీ ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలి




**తేహేల్కా:** ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనను తాము స్వాగతిస్తున్నామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తెలిపారు. ప్రధాని పర్యటనతో తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి ప్రాజెక్టులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి కీలకమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని అద్దంకి దయాకర్ కోరారు.మెట్రో విస్తరణ పూర్తైతే నగర రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, హైదరాబాద్ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 2లో..

తెహెల్కా
సోమవారం 11 మే 2026

## తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్

**మొదటి పేజీ తరువాయి:** ఆరోగ్య శాఖ కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి పి. సెంథిల్ కుమార్‌ను ముఖ్యమంత్రికి ప్రధాన కార్యదర్శిగా (స్పెషల్ సెక్రటరీ-1) నియమించారు. అదేవిధంగా, ఆది ద్రావిడ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న జి. లక్ష్మీ ప్రియను ముఖ్యమంత్రికి రెండో ప్రత్యేక కార్యదర్శిగా (స్పెషల్ సెక్రటరీ-2) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే మూడో ప్రత్యేక కార్యదర్శి నియామకం కూడా ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు ప్రత్యేక కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తారు.అంతకుముందు, జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయ్ నేరుగా సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ పోలీసులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి ఛాంబర్‌లోకి ప్రవేశించిన ఆయన, తొలిసారిగా సీఎం కుర్చీలో కూర్చునే ముందు కాస్త భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో సీనియర్ మంత్రి కె.ఏ. సెంగొట్టయ్యన్ ఆయనను ప్రోత్సహించడంతో, విజయ్ చిరునవ్వుతో తన కుర్చీలో ఆసీనులయ్యారు. అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాసన్‌తో పాటు పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నూతన ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ నియామకాలను గత డీఎంకే ప్రభుత్వం నుంచి పరిపాలన మార్పులో భాగంగా చూస్తున్నారు. స్టాలిన్ హయాంలో ఉదయచంద్రన్, షణ్ముగం, అను జార్జ్ వంటి అధికారులు సీఎంఓలో పనిచేసిన విషయం తెలిసిందే.

## గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

**మొదటి పేజీ తరువాయి:** రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా 5 వందేభారత్ రైళ్లు, 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి, అలాగే 3 బుల్లెట్ ట్రైన్స్ కూడా తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు.హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రసంగించిన కిషన్ రెడ్డి.. 'ఇవన్నీ రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? ఇది మోదీ ప్రభుత్వ నిబద్ధత కాదా?' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ మత రాజకీయాలకు తెరలేపిందని, 'పేరుతో ప్రభుత్వం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు. గాంధీ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ'పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ, ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలో చిక్కుకుపోయింది. అబద్ధపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు. కానీ మేము మాట తప్పం కాబట్టే కేంద్రంలో 3సార్లు అధికారంలోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా బీజేపీదే విజయం! దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటమే మా పనితీరుకు నిదర్శనమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలిచామని, ఈసారి ఆ విజయపరంపర మరింత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ విముక్తి చెందాలంటే అది కేవలం 'మోదీ గ్యారంటీ'తోనే సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## నాపై దుష్ప్రచారం చేస్తున్నారు..

**మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ.. తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కంటతడిపెట్టుకున్నారు. తాము సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నామని అన్నారు. తమ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. బండి సంజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. జై శ్రీరామ్ నినాదమే మాలో పోరాటపటిమ నింపింది. జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. పార్టీకి తలవంపులు తెచ్చే పనులు నేను చేయను. రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భయపడడానికి నేను ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?'.. 'రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పోరాడాలి. మోదీ లేనిదే తెలంగాణలో ప్రభుత్వం నడవదు. బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదు. 300 మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం చేశారు. కేరళలోనూ బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. నిధులు ఇచ్చేది మనం.. అభివృద్ధి చేసేదీ మనమే' అని అన్నారు.

## తెలంగాణపై బీజేపీది సవతి తల్లి ప్రేమ

**మొదటి పేజీ తరువాయి:** తెలంగాణపై మొదటి నుంచి బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు తీసుకువచ్చిన నిధులు ఎంతో బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాగానే ఏడు మండలాలను ఆంధ్రాకు కేటాయించారని విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు.. కాని ఆ తర్వాత ఆ ఊసే లేదని బీజేపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంతో శరవేగంతో పనులు జరుగుతున్నాయని వివరించారు. మా పాలమూరు బిడ్డలు భారతదేశంలో లేరా? ఎందుకంత నిర్లక్ష్యం అని కేంద్రంలోని సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.

## ప్రధానిపై టీబీజేపీ ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలి

**మొదటి పేజీ తరువాయి:** ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనను తాము స్వాగతిస్తున్నామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తెలిపారు. ప్రధాని పర్యటనతో తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి ప్రాజెక్టులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి కీలకమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని అద్దంకి దయాకర్ కోరారు. మెట్రో విస్తరణ పూర్తైతే నగర రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, హైదరాబాద్ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే, రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు ఇప్పటికీ పూర్తిస్థాయి అనుమతులు రాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమని, దీనికి త్వరగా ఆమోదం వచ్చేలా తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఇక పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తే సంతోషిస్తామని, రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అద్దంకి దయాకర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం మరింత సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...

**మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

# తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

**మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు.

కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు.

గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు.

పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు.

"ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

"గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు.

రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు.

ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు.. అధికారంలోకి వస్తాం

**మొదటి పేజీ తరువాయి:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పార్టీ తొలిసారి అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామనే నమ్మకం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

'సుపరిపాలనతోనే దేశ ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారు. అబ్ కీ బార్ తెలంగాణ మే బీజేపీ సర్కార్. అసోంలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అవినీతే. బెంగాల్ ప్రజలు టీఎంసీ, లెఫ్ట్ పార్టీలను తిరస్కరించారు. మమత నియంతృత్వాన్ని బెంగాల్ ప్రజలు ఎదిరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విస్తరిస్తోంది. కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు కాదు.. విశ్వాస రాజకీయాలను ప్రజలు నమ్ముతున్నారు. పదేళ్ల క్రితం బెంగాల్‌లో ముగ్గురు ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇప్పుడు 200 మందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారు'..ద'ఒకప్పుడు బీజేపీకి రెండే ఎంపీ సీట్లు ఉండేవి. అందులో ఒకరు తెలంగాణ వ్యక్తి. తెలంగాణకు వేల కోట్ల నిధులు ఇస్తున్నాం. జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ కారిడారన్ ఏర్పాటు చేస్తున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు. హైదరాబాద్‌ను అన్ని రకాలుగా కేంద్రం అభివృద్ధి చేస్తోంది' అని అన్నారు. కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది మోదీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ..

'కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా.. అబద్ధాలతోనే పాలన సాగిస్తోంది. హామీలతో ఆకాశానికి ఎత్తి తర్వాత మోసం చేస్తారు. కాంగ్రెస్ మావోయిస్టు పార్టీగా మారింది. ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌గా మారింది. మావోయిస్టుల హింసతో తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది. దేశమంతా మావోయిస్టులు అంతమైనా తెలంగాణలో ఇంకా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. తెలంగాణలో మావోయిస్టులను అంతం చేయాలంటే బీజేపీ పాలన రావాలి'..

'ప్రపంచం ఎన్నో సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంటోంది. పశ్చిమాసియా, ఉక్రెయిన్ యుద్ధాతో సప్లయ్ చైన్ దెబ్బతింది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయి. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోంది. ధరలను పెంచడం లేదు, ప్రజలపై భారం వేయడం లేదు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలకు నా వినతి. పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించండి. విదేశీ మాదకద్రవ్యాన్ని మనం కాపాడుకోవాలి. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలి. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలి. ప్రజా రవాణాను వినియోగించాలి. మధ్యతరగతి ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలి. మధ్యతరగతి ప్రజలు విదేశీ ప్రయాణాలు మానుకోవాలి' అని అన్నారు.

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

**1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ**
హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్? నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు అడ్డంకులు తొలిగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.

**2. మూసీ నది పునరుజ్జీవనం**
మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం తగిన సహకారం అందించాలి. మూసీని కేవలం శుద్ధి ప్రాజెక్టుగా కాకుండా, నగర పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, పర్యాటకం, పట్టణ సుందరీకరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టుగా ఎంచుకుంది. కేంద్రం ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు జాతీయ స్థాయి అర్బన్? రివర్ పునరుద్ధరణ ప్రాజెక్టుగా పరిగణించి కేంద్రం త్వరగా నిధులు, అనుమతులివ్వాలి.

**3. రీజినల్ రింగ్ రోడ్**
తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజనల్ రింగ్ ?రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్? ఆమోదంతో పాటు నిధులు మంజూరు చేయాలి.? దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు అనుమతులు వెంటనే అప్రూవ్ చేయాలి. రీజనల్? రింగ్ రోడ్డు పూర్తైతే హైదరాబాద్‌పై రవాణా ఒత్తిడి తగ్గి, చుట్టుపక్కల జిల్లాల్లో పెట్టుబడులు, ఉపాధి, రవాణా సౌకర్యాలు పెరుగుతాయి.

**4. రీజనల్ రింగ్ రైలు**
రీజనల్? రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలి. వంద శాతం కేంద్రం నిధులతోనే ఈ ప్రాజెక్టు చేపట్టాలి.

**5. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే**
హైదరాబాద్? నుంచి అమరావతి మీదుగా బందర్? పోర్ట్ వరకు 12 లేన్? గ్రీన్? ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్? హైవే, హైదరాబాద్? నుంచి బెంగుళూరు హై స్పీడ్? కారిడార్?ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్? ఫీల్డ్ ఎక్స్? ప్రెస్? హైవే నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం చొరవ చూపాలి.

**6. రేడియల్ రోడ్లు**
ఔటర్? రింగ్? రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్? రోడ్లను నిర్మించాల్సి ఉంది. రేడియల్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.45 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటిని రాష్ట్ర రోడ్లుగా కాకుండా, జాతీయ అభివృద్ధి కారిడార్లుగా పరిగణించాలి.

**7. హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్ట్**
హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ రిలీఫ్ నగరంగా మార్చే ప్రాజెక్టు కేంద్రం ఆర్థిక సాయం అందించాలి. ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు, జంక్షన్ అభివృద్ధి, ప్రధాన జాతీయ రహదారుల విస్తరణకు నిధులివ్వాలి. ఈ ప్రాజెక్టులు పూర్తైతే ప్రయాణ సమయం తగ్గి, ఇంధన వినియోగం, కాలుష్యం, ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతాయి.

**8. సెమీ కండక్టర్ ప్రాజెక్టులు**
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీ పరిసరాలను సెమీకండక్టర్--ఎలక్ట్రానిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద తెలంగాణకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటికే కేంద్ర పరిశీలనలో ఉన్న ప్రాజెక్టులకు తుది ఆమోదం ఇవ్వాలి.

**9. తుమ్మిడిహెట్టి -- మహారాష్ట్ర నో అబ్జెక్షన్**
తెలంగాణలోని మెట్ట ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో సాగు నీటిని, తాగునీటిని అందించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకరించాలి. అంతరాష్ట్ర సమన్వయం అవసరమైనందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు ముందుకు సాగేలా కేంద్రం మధ్యవర్తిత్వం చేయాలి. 150 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి నో అబ్జెక్షన్? ఇప్పించాలి.

## నవతెలంగాణ రిపోర్టర్ జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘ వేందర్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:

మండలంలోని గౌస్ నగర్ గ్రామం లో నవ తెలంగాణ సీనియర్ రిపోర్టర్, టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్య క్షులు పాక జహంగీర్,తండ్రి పాక కొమురయ్య యాదవ్ ఇటీవల అ నారోగ్యంతో మరణించగా నాగిరె డ్డిపల్లి సర్పంచ్,భువనగిరి సర్పం చ్ల ఫోరంమండల అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి పరమర్శించారు. పరామర్శించిన వారిలో నాగిరెడ్డి పల్లి గ్రామ ఉపసర్పంచ్ క్యాసాని శేఖర్,సబర్ కార్ వెంకటేష్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు విఠల్ రెడ్డి చింతల దేవేందర్,పిన్నింటి మధు మోహన్ రెడ్డి,ఎడ్ల అనిల్ తదితరు లు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం అందించిన పచ్చి మట్ల శివరాజ్ గౌడ్ కి సన్మానం.



యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

ఇండియన్ మిషన్ స్కూల్ భువన గిరిలో 10 వ,తరగతిలో 520 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉ త్తీర్ణులురాలైనంద నిరుపేద విద్యా ర్థిని సన్మాంచనైనది. గత సంవత్సరం విద్యార్థిని తండ్రి అయిన గుర్రం బిక్షపతి గ్రామం చందుపట్ల అనారోగ్యంతో బాధప డుతూ మృతి చెందనైనది. అపదలో సమయంలో ఆ కుటుం బానికి పచ్చిమట్ల.శివ రాజ్ గౌడ్ ఆర్థిక సహాయం రూ.20,000/- అందించి చిన్నారి కీర్తనకు వారి స్కూల్ లో 10వ,తరగతి స్కూల్ ఫీజు 50,000 చెల్లించనైనది. అట్టి సహాయం వమ్ము చేయకుం డా విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతా భావముతో పచ్చిమట్ల ని సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో చందు పట్ల గ్రామ మాజీ సర్పంచ్ వల్లశీ దాసు.ఆదినారాయణ,విద్యార్థిని తాతగుర్రం.రామచంద్రయ్య,గుర్రంవిజయ బిక్షపతి,గుర్రం నరసింహులు,గుర్రం ఉపేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రగతి, బిజెపితోనే సాధ్యం

-మాజీ కార్పొరేటర్ చింతల అరుణ యాదవ్

-ఆధ్వర్యంలో జనఆగ్రహ సభకు చలో పరేడ్ గ్రౌండ్స్.



ఎల్బీనగర్,నాగోల్, మే 10,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జనఆగ్రహ భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో నాగోల్ డివిజన్ నుండి భారీ సంఖ్యలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పరేడ్ గ్రౌండ్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని నాగోల్ డివిజన్ బిజెపి పార్టీ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశ అభివృద్ధి, తెలంగాణ ప్రగతి, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ విజయవంతం కావాలని కోరుతూ. నాగోల్ డివిజన్ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, కాలనీ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సరికొత్త హంగులతో,పార్క్ నిర్మాణం

-హుడా భారతి నగర్ పార్క్‌లో కాలనీ వాసులతో కలిసి పర్యటించిన

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్, మే 10,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హస్తినాపురం డివిజన్ పరిధిలోని హుడా భారతి నగర్ పార్క్‌లో కాలనీ వాసులతో కలిసి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే పార్క్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాచ్‌మన్ రూమ్ మరియు మూత్రశాలల నిర్మాణం



చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి పార్క్‌ను సరికొత్త హంగులతో, ఆధునిక సౌకర్యాలతో అద్భుతంగా అభివృద్ధి చేయాలని కోరినట్లు వెల్లడించారు.అతి త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పార్క్ అభివృద్ధితో కాలనీ వాసులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి, కాలనీ అధ్యక్షులు పి.వి. మనాలన్, సెక్రటరీ చల్లా శశిపాల్ రెడ్డి, బొల్లంపల్లి రాజేష్, నరేష్, నర్సింగ్ రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతం









యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

మూడు రోజుల పాటు జరిగిన జా బ్ మేళాకు యువత నుండి విశేష స్పందన లభించగా,మొత్తం1550 మంది అభ్యర్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కుంభం ఫౌండే షన్ ఛైర్పర్సన్ కుంభం కీర్తి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిం చిన ఈ కార్యక్రమం ఆశించిన ఫలి తాలను సాధించిందని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థు ల్లో 480 మందికి ఉద్యోగ నియామక పత్రాలను కుంభం కీర్తి రెడ్డి అందజేశారు.మిగతా అభ్యర్థులకు సంబంధిత హైదరాబాద్ కార్యాల యాల్లో నియామక పత్రాలు అంద జేయనున్నట్లు నిర్వాహకులు వెల్ల డించారు. అలాగే కొంతమంది అభ్యర్థులకు ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూలు కొన సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి యువతకు మరిన్ని ఉ పాధి అవకాశాలు కల్పించేందుకు కుంభం ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.యువతతమ ప్రతిభతో మంచి అవకాశాలు అం దిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చే రుకోవాలని ఆకాంక్షించారు.

## మైనారిటీ క్రిస్టియన్స్ కు కో ఆప్షన్ అవకాశం ఇవ్వడం చాలా సంతో షకరం -బట్ట ప్రేమ్ కుమార్







యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

క్రైస్తవ సంఘాల తరుపున కో ఆప్ష న్ సభ్యురాలిగా భువనగిరి ము న్సిపాలిటీలో బట్టు వరలక్ష్మి ని ని యమించిన ఎమ్మెల్యే,కాంగ్రెస్ పె ద్దలని,మున్సిపల్ కౌన్సిల్ సభ్య లకి అభినందనలు తెలుపుతూ... గాస్పల్ చర్చి సీనియర్ మహిళా సభ్యులు ఘనంగా వరలక్ష్మిల ని ఈ రోజు సన్మానం జరిపినారు. ఈ సందర్భంగా బట్టు ప్రేమ్ కుమా ర్ కో- ఆప్షన్ అవకాశం ఈసారి క్రైస్తవ సంఘాల తరుపున భువన గిరి శాసన సభ్యులు అనీల్ కుమా ర్ ఇలాంటి గొప్ప అవకాశం కల్పిం చినందుకు ఎమ్మెల్యేకికృతజ్ఞతలు తెలుపుతూ మద్దతు తెలిపిన ము న్సిపల్ చైర్ పర్సన్,వైస్ ఛైర్పర్సన్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు అ దేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణలంద రికి బట్టు ప్రేమ కుమార్ మరియు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పాస్టర్ కృతజ్ఞతలు తెలిపినారు. ముఖ్య అతిథి బాలస్వామి, గాస్య వ్ కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తేజ,అనిల్ కుమార్,బాను,రవి,నాయుమి,సువ ర్ణ,ప్రశాంతి గాస్పల్ చర్చి సంఘ సభ్యులు అందకి సీనియర్ పాస్ట ర్ ప్రతాపన్ దేవుని వాక్యం అంది చగా పాస్టర్ బాల స్వామి పార్దన తొ ముగింపు పలికారు.

## మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డీ







యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

బోల్లేపల్లి గ్రామంలో ఈ రోజు జరిగి న శ్రీ మల్లిఖార్జున స్వామి వారి క ళ్యాణ మహోత్సవంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మం డల పార్టీ అధ్యక్షులు జనగాం పాం డు గ్రామ సర్పంచ్ గోద రమాదేవి శ్రీనివాస్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సం దెల సుధాకర్,మాజీ ఎంపీపీ అతి కం లక్ష్మి నారాయణ గౌడ్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డీ,మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి,సర్పంచ్లు కటికే జంగయ్య యాదవ్,కోడూరి ధన మ్మ,సత్యనారాయణ గౌడ్,నాగేల్లి రమేష్ నాయకులు ఏనుగు వెంక టరెడ్డి,బోల్లేపల్లి అశోక్,ఈర్లపల్లి రాజు,ఎలిమినేటి విఠల్ రెడ్డీ,సాబ కరి వెంకటేష్,బోల్లేపల్లి గ్రామ ఉప సర్పంచ్,రాసాల లింగస్వామియా దవ్,గోద మల్లేష్ గౌడ్,రాంపల్లి మ ల్లేష్,తేజవత్ శ్రీనివాస్ నాయక్, మొగవత్ నర్సింహా నాయక్,కొం తం మధు గౌడ్,చింతల దేవేందర్ నల్లమాస అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కేంద్రాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీ లించిన భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

భువనగిరి మండలం నందనం గ్రామంలోని ఐకేపీ కేంద్రాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలి సిపరిశీలించి,రైతులను తేమ పేరు తో,మాచర్ రావడం లేదని 15 రోజులుగా ధాన్యం కొనుగోలు చే యకపోవడం దారుణమని,ప్రభు త్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన భువ నగిరి మాజీ శాసనసభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజ కవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మం డలపార్టీ



అధ్యక్షులు జనగాం పాం డు,మాజీ ఎంపీపీఅతికం లక్ష్మి నా రాయణ గౌడ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేం దర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ నాగేల్లి గిరి జ రమేష్ గౌడ్,విఠల్ రెడ్డి,సాంబా కరి వెంకటేష్,చింతల దేవేందర్ గౌ డ్,కొండాపురం



శ్రీనివాస్,మోలుగు నాగరాజు,చుక్క పద్మయ్య,ఉప సర్పంచ్ కాసాని శేఖర్ యాదవ్, రాసాల లింగ స్వామి యాదవ్,మ ధుసూదన్ రెడ్డి సురేష్ రైతులు త దితరులు పాల్గొన్నారు.

తెహెల్కా
సోమవారం 11 మే 2026

## జనగణనలో ఓబీసీ కులగణన చేపట్టాలని బీసీ సంఘాల డిమాండ్



తేహెల్క న్యూస్:
దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కులగణనను చేర్చాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకులు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నల్ల రిబ్బన్లు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మాజీ ఎంపీ,ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మంచిర్యాల జిల్లా బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి సమగ్ర కులగణన నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. బీసీల లెక్కలు లేకుండా నిర్వహించే జనగణనకు ప్రయోజనం లేదని నాయకులు పేర్కొన్నారు. దేశంలో బీసీలు ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమగ్ర కులగణన చేపడతామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ సమగ్ర కులగణన చేపట్టాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో బీసీ సమాజం ఐక్యంగా పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, జిల్లా నాయకులు జి.లక్ష్మణ్,గోడ శ్రీనివాస్,రాజేశం, నారాయణ,సమ్మయ్య,పర్వతాలు,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కంపెటి రాజన్నకు ఘన నివాళులు



తేహెల్క న్యూస్:
క్రచ్ పోరాట రూపకల్పి ఇటీవల మృతిచెందిన భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ కంపెటి రాజయ్యకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల చిన్నారుల సంరక్షణ కోసం సింగరేణిలో క్రచ్‌లు ఏర్పాటు చేయాలని మొదటిసారిగా పోరాటానికి రూపకల్పన చేసిన నాయకుడు రాజయ్య అని కొనియాడారు. ఆయన పోరాటాల ఫలితంగానే సింగరేణి అన్ని జీఎం కార్యాలయాల్లో క్రచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం యాజమాన్యంతో పోరాడి పరిష్కారాలు సాధించిన నాయకుడిగా ఆయన నిలిచారని తెలిపారు. ఇటీవల భూపాలపల్లిలో కార్మిక కుటుంబాలతో కలిసి క్వార్టర్ల సమస్యలపై కూడా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించారని గుర్తుచేశారు. త్వరలో భూపాలపల్లిలో రాజయ్య సంస్మరణ సభను భారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన నాయకుడిని కోల్పోవడం యూనియన్‌కు తీరని లోటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ నిబంధనలను గెజిట్‌లో నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 12వ వేతన ఒప్పందం ఆలస్యం, సింగరేణి ఆర్థిక సమస్యలపై భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో కార్మికులంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడల ప్రవీణ్,దెబ్బటి శ్రీనివాస్, పసునూటి శ్రీకాంత్, జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, బద్రి ఆదర్శ్, చైతన్యరెడ్డి, సయ్యద్ అమీర్, కలవల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించిన ఎమ్మెల్యే పిఎస్ఆర్

తేహెల్క న్యూస్:
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 01వ డివిజన్ రాజీవ్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కొక్కిరాల ప్రేమ్ సాగర్



రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్,రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో హౌసింగ్ ఎండీ అధికారులతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. గత ప్రభుత్వం ఇండ్లు నిర్మించినప్పటికీ తాగునీరు,రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మరో మూడు నెలల్లో లక్కీడ్రా విధానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ఎవరైనా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ నల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సభకు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

తెహెల్కా కూకట్పల్లి న్యూస్ మే 10:
తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచ్చేసిన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మహా బహిరంగ సభకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్‌తో పదివేల మంది ప్రజలు బస్సులు, కార్లు, మోటార్ సైకిళ్లపై ర్యాలీగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. సభకు హాజరైన కార్యకర్తలు, అభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసి, ప్రతి ఒక్కరిని సురక్షితంగా సభా ప్రాంగణానికి తరలించే బాధ్యతను శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు సమర్థవంతంగా నిర్వహించారు. సభలో పాల్గొన్న ప్రతి కార్యకర్త ప్రధాని మోడీ ఇచ్చిన సందేశాన్ని శ్రద్ధగా విని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేస్తోందని, ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు మరియు బీజేపీ కార్యకర్తలు మోడీ గారిపై అపారమైన విశ్వాసంతో సభకు భారీగా తరలివచ్చారని తెలిపారు. "దేశం కోసం మోడీ... మోడీ కోసం మనం" అనే నినాదంతో కార్యకర్తలు ఉత్సాహంగా సభలో పాల్గొని విజయవంతం చేశారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందు ఉండాలి





-మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

తేహెల్క న్యూస్:
హిందువులను ఒక తాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలను అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని శేరిలింగంపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ బీసీ హాస్టల్ ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన హిందూ సమ్మేళనంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను ప్రధానం చేశారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ హిందువులను ఒక తాటిపైకి తెచ్చి సనాతన ధర్మ పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలను అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలి అనే ధ్యేయంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు. హిందూ ధర్మం పురాణాల నుండి ఉద్భవించిందని, దీనికి సనాతన చరిత్ర ఉందని,కొన్ని దేశాలు హిందూ దేశాలుగా ప్రకటించుకున్నాయని తెలిపారు. హిందూ ధర్మాన్ని సామాజిక ఐక్యతను, సమాజంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని నిజాయితీ గల గొప్ప వ్యవస్థగా అభివర్ణించారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరాల ప్రయాణంలో సాధించిన విజయగాథలను స్మరించు కుంటూ ఈ హిందూ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా కుల మతాలకు అతీతంగా గోపినగర్, నెహ్రూనగర్ తదితర బస్తి వాసులందరికీ ఉపయోగపడే విధంగా అధికారిక సమావేశాలు ఇతర శుభకార్యాలు చేసుకునే విధంగా రూ.2 కోట్ల 50 లక్షలతో అన్ని హంగులతో జిప్లస్ 2 కమ్యూనిటీ హాల్ ను త్వరలో నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధిపతి ఆచార్య కసిరెడ్డివెంకటరెడ్డి, విశ్వబ్రహ్మ పీఠాధిపతులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం సిద్దిపేట జిల్లా విశ్వబ్రహ్మ శ్రీవీరధర్మజ స్వామి, సీనియర్ జర్నలిస్టు సామాజిక కార్యకర్త దేవికరెడ్డి,మాజీ కౌన్సిలర్ సోమదాస్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డు మెంబర్ శ్రీకళ,సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ గౌడ్,శ్రీకాంత్ దేవులపల్లి, గోపినగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్, గోవింద్ చారి, కాట నరసింహగౌడ్, నరసింహ, మహేందర్ సింగ్, సైదులు యాదవ్, నాందేవ్, వెంకటయ్య, వేమన, సాయి, ప్రభాకర్ యాదవ్ తుకారాం, మహిళలు భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి, లక్ష్మి, జయమ్మ హిందూ బాంధవులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మదర్స్ డే సందర్భంగా మహిళలను సత్కరించిన





-మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

-ఎంఏ.జలీల్ పాషా

తేహెల్క న్యూస్: తేహెల్క న్యూస్:
మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే వేడుకలు రామంతపూర్ శ్రీనగర్ కాలనీలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని దాదాపు 25మంది మహిళలను ఆహ్వానించి వారిచే కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించి తగిన గౌరవాన్ని ఇచ్చారు. వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ వేడుకలకు ఆధునిక రూపం తీసుకురావడంలో అన్నా జార్విస్ కీలక పాత్ర పోషించారని,తన తల్లి సేవలను స్మరించుకుంటూ, ప్రపంచంలోని తల్లులందరి త్యాగాలను గుర్తించాలని ఆమె ఉద్యమించారని గుర్తు చేశారు. ఆమె కృషి ఫలితంగా1914లో అమెరికా ప్రభుత్వం మే నెలరెండో ఆదివారాన్ని అధికారికంగా మాతృ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి మదర్స్ డే సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, తల్లిప్రేమకు ప్రతీకగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సృష్టిలో తల్లి ప్రేమను వెలకట్టలేనిదని, తల్లులు తమ పిల్లల కోసం జీవితాంతం శ్రమిస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు ఖైరున్నిసా, పద్మ, సత్యమ్మ, స్వరూప,సువర్ణ, ఉపేంద్ర, లక్ష్మి, శాంతమ్మ, అజ్మత్, వెంకటేశ్వర్లు, చెంచులు, మల్లేష్, ఆదయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

తేహెల్క న్యూస్:
బిక్కనూర్ మండల నూతన మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌరీశెట్టి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ గా నక్క మహేష్, ప్రధాన కార్యదర్శిగా గజవాడ నాగరాజు, ముఖ్య సలహాదారునిగా జంగం బాల ప్రకాష్,కోశాధికారిగా దండు అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్ రెడ్డి,శ్యాంసుందర్, పరశురామ్ గౌడ్, శేఖర్ గౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ మండలంలో 9మంది మాత్రమే అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు ఉన్నారని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటామని చెప్పారు. నకిలీ జర్నలిస్టుల పట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు



# మల్లూరు జట్టుకు 'కొమరం భీమ్ కప్' -- క్రికెట్ టోర్నీలో ఘన విజయం





తేహెల్క న్యూస్:
ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని మామిడిగూడెంలో "కొమరం భీమ్ యూత్" ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. వారం రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ టోర్నీలో మండలంలోని వివిధ గ్రామాల జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి టీం మరియు కోమటిపల్లి టీంలు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ హోరాహోరీ పోరులో మల్లూరు 11 జట్టు విజయం సాధించి ఛాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య రామ్ ఆదేశాల మేరకు మంగపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. యువత విజ్ఞప్తి మేరకు కుంజ సూర్య రామ్ ఈ టోర్నీకి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు.

**-బహుమతుల వివరాలు:**
టోర్నీలో ప్రథమ స్థానంలో నిలిచిన మల్లూరు జట్టుకు రూ. 10,000 నగదు మరియు షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన కోమటిపల్లి జట్టుకు రూ. 6,000 నగదు మరియు షీల్డ్, తృతీయ స్థానంలో నిలిచిన తిమ్మంపేట జట్టుకు రూ. 4,000 నగదు మరియు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మూరుకుట్ల నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, నాయకులు మద్దెల ప్రవీణ్, కబ్బాక లక్ష్మన్, బాసారికాని నాగార్జున, రాజు, కుమార్, నాగచైతన్య, గ్రామ పెద్దలు మరియు కొమరం భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. టోర్నీ విజయవంతానికి సహకరించిన కుంజ సూర్యకు, శ్రీ సమ్మక్క సారక్క గిరిజన సొసైటీకి, మాజీ ఎంపీటీసీ మారబోయిన గోవర్ధన్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ ప్రధాని మోదీ సభకు బయలుదేరి వెళ్లిన బిజెపి నాయకులు



తేహెల్క న్యూస్:
భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ రాకతో, హైదరాబాద్ లో ఆదివారం ఏర్పాటు చేసిన బిజెపి సభకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభకు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో కదలి వెళ్లారు. వీణవంక మండలం నుండి మోధీ నాయకత్వంలో భారతదేశం మరింత వికసించేందుకు భారతీయ జనతా పార్టీ ఆదివారం హైదరాబాదులో భారీ సభ ఏర్పాటు చేయగా వీణవంక బిజెపి మండల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బయలుదేరుతూ వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు పోటీపడుతూ, సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతూ, దేశంలోని ప్రతి ఒక్కరంగంలో పురోగతి సాధిస్తూ, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచిన మహా మేధావి మోదీ అని, ప్రపంచ దేశాలకు సైతం భారతదేశాన్ని దిక్సూచిగా చూపెడుతూ, దేశంలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ, వారి కుటుంబ జీవితాలను మెరుగుపరుస్తూ, పేదల జీవితాల్లో వెల్లులింపుతున్న మహా మేధావి, మన దేశ ప్రధాని అవ్వడం భారత పౌరుల అదృష్టమని, బిజెపి నాయకత్వంలో హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందని, తెలంగాణలో మెట్రో రైల్ ప్రాజెక్ట్ ప్రారంభించడంతో రాష్ట్ర రాజధానిలో గణనీయమైన అభివృద్ధి తో పాటు, ఆర్థికంగా రైల్వే వ్యవస్థ మరింత బలపడిందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీలు అభివృద్ధి సాధించాయని, గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, సామూహిక వృక్షాల పెంపకం, పేదలకు వందరోజుల పని దినాలు కల్పించడం, రైతులకు సబ్సిడీల పలు పథకాలు, పీఎం కిసాన్ పేరిట నగదు అందజేయుట, రైతు సంక్షేమం కి కట్టుబడి ఎరువులు అందజేయుట, పేదల సంక్షేమానికి కట్టుబడి గృహ నిర్మాణాలు చేపట్టుట వంటి పథకాలతో గ్రామాలలో పేదలు మోడీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో పయాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, బూత్ లెవెల్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**-ఊర్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



తేహెల్క న్యూస్:
నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ జడ్చర్లలో ఇప్పటివరకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయనీ మీరు చేసిన అభివృద్ధి ఏమి లేదనీ, కానీ ఒక మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే అనే ఒక ఆలోచన లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం అదొక్కటే నేర్చుకున్నారనీ మండిపడ్డారు. మీరు చేసిన అభివృద్ధి ఏంటో ఒకసారి చెప్పండి ఎమ్మెల్యే అని కోరారు, మీరు ఎలక్షన్లోకి రావడానికి ఎన్నో మాయమాటలు చెప్పరని అందులో ప్రతి ఊరులో బెల్టు షాపులు రద్దు చేస్తానన్నావు, ఫార్మా కంపెనీలో ఫార్మను అంట పెడతా అన్నావు అది ఎక్కడ జరగలేదు కదా అని అన్నారు.మీరు కేవలం ఫోటోలకు మాత్రం ఫోజులిచ్చుకోవడం పేపర్ యాడ్స్ ఇవ్వడం ఇది ఒకటే మీరు చేసిన పని అని అన్నారు.ఇకనైనా ఒక మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని విమర్శించడం మానుకోవాలని లేదనుకుంటే జడ్చర్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమాధానం చెబుతం అన్నారు.మా నాయకులు లక్ష్మారెడ్డి ఓపికమేరకే లక్ష్మారెడ్డి అభిమానులు ఓపికగా వింటున్నారని, ఎమ్మెల్యే ఇకనైనా ఇవన్నీ మానుకొని అభివృద్ధి పైన ధ్యాస పెట్టండి అని అన్నారు.అలాగే జడ్చర్ల నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు చేపట్టడంలో ప్రభుత్వ ఉద్యోగులు యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యానికి చిరు ఉద్యోగులను బలి చేసి చేతులు దులుపుకోవడం సమంజసం కాదని.జిల్లా అధికారులకు, ఎమ్మెల్యేలకు కొనుగోళ్ల అంశంలో సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. జిల్లాలో మొక్కజొన్న ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు,ఎంత దిగబడి వస్తుంది అనేది అంచనా వేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు ఏన్ని బ్యాగులు, లారీలు, గోదాములు వంటి అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ అవేవీ లేకుండా మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను రోజుల తరబడి కల్లాల వద్దే పడిగాపులు కాయిస్తున్నారు.ఒక్క జడ్చర్ల లోనే కాదు రాష్ట్రమంతటా వడ్లు,మొక్కజొన్న కొనుగోలు చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ అంతటా ఇదే విధంగా ఉద్యోగులను బలి చేస్తారా గతంలో జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి మార్చురీలో శవాన్ని కుక్కలు పీక్కుతున్న ఘటనలో కూడా డాక్టర్లను బలి చేశారు. ప్రభుత్వము సరిగా పనిచేస్తే రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తే ప్రతిపక్షానికి అసలు పనే ఉండదు. మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యానికి అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అన్నారు.మంచి చేసిన కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం రైతుబంధు రైతు బీమా ఉచిత కరెంటు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో ప్రతి గ్రామానికి సాగునీరు త్రాగునీరు ఆగిపోయిన అభివృద్ధిని ఆగిపోయిన సంక్షేమ పథకాలను తెచ్చుకుందాం కెసిఆర్ కి లక్ష్మారెడ్డికి అండగా నిలబడదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రధాని మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు



తేహెల్క న్యూస్:
హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నేడు నిర్వహించబోయే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ నుండి కొమరం భీం జిల్లా రెబ్బెన మండల బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఆదివారం రోజున పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాణం ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు నరేంద్ర మోదీ అని తాను చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివస్తున్నారు అని అన్నారు తెలంగాణలో మార్పు కోరుకుంటున్న ప్రజల గొంతుకగా ఈ సభ నిలుస్తుందని, రెబ్బెన మండలం నుండి వందలాది మంది కార్యకర్తలు ఈ మహాసభలో పాల్గొని తమ మద్దతు తెలుపుతున్నారని వారు పేర్కొన్నారు. భారత్ మాతాకీ జై మరియు జై బీజేపీ నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి. జిల్లా కార్యదర్శి చెపూరి నవిన్ గౌడ్. మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు. వల్క శ్రీధర్ మండల స్థాయి నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్లు మరియు బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగారం ధరలు


manepally Jewellers Pvt. Ltd. trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,52,350 | 10gms |
| 22 kt | ₹ | 1,39,650 | 10gms |
| SILVER | ₹ | 2,80,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


# ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య



తేహెల్క న్యూస్:
మద్యానికి బానిసై ఒకరు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తానూర్ మండలంలోని జౌల (కె) గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై షేక్ జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం సావంత్ దేవానంద్ (35) అనే యువకుడు గత కొంత కాలంగా మద్యానికి బానిసై పని చేయకుండా తిరుగుతున్నాడు. తల్లిదండ్రులు, భార్య పని చేయమని మందలించడంతో ఈ నెల 8వ తేదీన వారితో గొడవపడ్డాడు.దీంతో భార్య మీరా, ఇద్దరు పిల్లలు పుట్టింటికి వెళ్లిపోగా తల్లిదండ్రులు గంగాబాయి,, రావు సబ్ లు, బంధువుల ఊరైన ముధోల్ కు వెళ్లిపోయారు. మనస్థాపానికి గురైన మద్యం మత్తులో పంట పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అటుగా వెళుతున్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు.మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.మృతునికి ,కుమార్తె,కుమారుడు ఉన్నాడు.

# తోటి కార్మికుడి కుటుంబానికి చేయూత

**-5500 నగదు 50 కేజీల బియ్యం అందజేత**
**-ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ ఆధ్వర్యంలో**



తేహెల్క న్యూస్:
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కర్రోళ్ల లింబాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఆతను ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవారు వీరిది నిరుపేద కుటుంబం వారి కుటుంబ దీనగాధ చూసినా తోటి ఆదర్శ ఆటో యూనియన్ కార్మికులు దినకర్మ కు తమ తమ స్థాయికి తగ తోచినంత డబ్బులను జమ చేయగా మొత్తం 5500 నగదు తో పాటు 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి ఆదివారం రోజున అందించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ స్వామి కిషన్ భూమయ్య ఖలీల్ జనార్ధన్ పందిళ్ళ రాజు జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సమ్మర్ క్యాంపు

**-మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, హెచ్ఎం మహేశ్వర్**

తేహెల్క న్యూస్:
మండల కేంద్రమైన పాపన్నపేట పి యం శ్రీ ఉన్నత పాఠశాలలో ఈనెల 11 నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిం చనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు మహేశ్వర్ లు వెల్లడించారు. 6 నుంచి 9వ తరగతి చదివే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ క్యాంపుకు పాఠశాల పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భట్టు నాగరాజు ఇన్చార్జిగా వ్యవహరిస్తారని వారు వివరించారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతి భను వెలికితీసేలా సమ్మర్ క్యాంపు లు ఏర్పాటు చేసినట్లు వారన్నారు. మ్యూజిక్, యోగ, ఇండోర్ గేమ్స్, వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నైపుణ్యా న్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

## షబ్బీర్ అలీని కలిసిన మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర వర్మ

తేహెల్క న్యూస్:



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కొత్తగా నియామకమైన పిన్నెం నాగేంద్ర వర్మ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నీ ఆయననివాసంలో ఆదివారం కలిసి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పించినందుకు శాలువాతో సన్మానం చేశారు. తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విప్పించినందుకు మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## కామారెడ్డి రక్తదాతల సమూహం , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కి తల సేమియా సొసైటీ అవార్డులు

-అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించి 16 అవార్డులు



తేహెల్క న్యూస్:

తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో తలసేమియా బాధిత చిన్నారుల కోసం అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను 16 అవార్డులను అందుకోవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2023 నుండి 35 పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 6000 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా బాధిత చిన్నారులకు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం వేసవికాలం కావడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను బాధిత చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,జాలిగామ శ్రీకాంత్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం, అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ లు పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యాలలో నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



తేహెల్క న్యూస్:

హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలలో పలు వివాహ శుభకార్యాలు, వివాహ రిసెప్షన్ కార్యక్రమాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాల తో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ దిలీప్ కుమార్, వైస్ చైర్మన్ జావిద్,హుజూరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ గందే శ్రీనివాస్, ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరికొమ్ముల పావని వెంకటేష్, కమలాపూర్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు ఎం.ఏ ఫెరోజ్, చింతల శ్రీనివాస్, గంద్రపల్లి సర్పంచ్ తోట లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పతకాల రమేష్,సీనియర్ నాయకలు మహిపాల్ రెడ్డి ,మైనారిటీ నాయకులు అంజాద్ ఖాన్, యాసిన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ అశోక్ కుమార్ ని కలిసిన డిఎస్పి పురుషోత్తం రెడ్డి

తేహెల్క న్యూస్:



జగిత్యాల సబ్ డివిజన్ డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం రెడ్డి పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లుగా మళ్లీ పాతవారికి అవకాశం కల్పించిన ప్రభుత్వం

తేహెల్క న్యూస్:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పగ్గాలు మళ్లీ పాత చైర్మన్ల చేతికే వెళ్లాయి. ఇప్పటికే పాలక వర్గాల గడవు ముగియగా కొన్నాళ్లు చైర్మన్లనే ఇన్ చార్జీలుగా కొనసాగించిన ప్రభుత్వం వారి పాలకమండళ్లను కూడా రద్దు చేసి పర్సన్ ఇన్ చార్జ్ ల పాలన తీసుకువచ్చింది. దీంతో పీఏసీఎస్ చైర్మన్లు కోర్టుకు వెళ్లారు. కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో మళ్ళీ వారికే చైర్మన్ల బాధ్యతలను అప్పగించింది. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా చైర్మన్లు మళ్లీ బాధ్యతలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 144 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. 2020 ఫిబ్రవరి నెలలో ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. ఐదేళ్ల పాలకమండలి గడువు 2025 ఫిబ్రవరి 14తో ముగిసింది. అయినప్పటికీ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆరు నెలల పాటు ప్రభుత్వం చైర్మన్లకే ఇన్చార్జి బాధ్యతలను అప్పగించింది. ఆరు నెలల కాలం ముగిసిన తర్వాత మరో ఆరు నెలలు గడువు పొడిగించింది. ఈ ఆరు నెలల కాలం మూగీకముందే ప్రభుత్వం




పాలకమండలను రద్దుచేసి 2025 డిసెంబర్ 18 నుంచి ప్రత్యేక పాలన పేరిట పర్సన్ ఇన్చార్జీలను నియమించింది. దీంతో చైర్మన్లు కోర్టును ఆశ్రయించారు. ఎన్నికల నిర్వహించే వరకు తమకే ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని కొనడంతో కోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. దాంతో ఈ నెల 4 నుంచి పాత చైర్మెన్లకే ఇన్చార్జి బాధ్యతలను ఇవ్వాలని ఆదేశించింది. ప్రస్తుతం సహకార సంఘాల చైర్మన్ గా మాజీలు మళ్లీ ప్రమాణ స్వీకారం చేసి తాజాగా బాధ్యతలు తీసుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గుడిసెలోనే దుర్భర జీవితం

-కటిక పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న వృద్ధురాలు.
-పింఛన్ కోసం ఎదురుచూపులు

తేహెల్క న్యూస్:

వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామానికి చెందిన జాజాల చిన్న మొగులమ్మ కుటుంబ పరిస్థితి హృదయ విదారకంగా మారింది. భర్త నరసింహులు మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ప్రస్తుతం ఆమె తన కుమారుడుమహిపాల్ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మహిపాల్ సంపాదనతోనే వారి జీవితం నెట్టుకొస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న మొగులమ్మకు ఇప్పటివరకు వితంతు పింఛన్ మంజూరు కాలేదని ఆమె వాపోయింది. చేతి వృత్తితోనే పొట్ట పోసుకునే ఈ కుటుంబం నేటికీ పూరి గుడిసెలోనే నివాసం ఉంటోంది. ప్రభుత్వం ధర్మారం గ్రామాన్ని ఇందిరమ్మ పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేసి 116 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, అందులో 30 ఇళ్లు ఎల్-3 పరిధిలో ఉండటంతో నిర్మాణ అనుమతులు నిలిచిపోయాయి. వాటిలో మొగులమ్మకు మంజూరైన ఇల్లు కూడా ఉండటంతో ఆమె కుటుంబం ఇంకా గుడిసెలోనే జీవనం సాగిస్తోంది. గ్రామంలో చాలా కుటుంబాలకు



ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతున్నప్పటికీ, అత్యంత నిరుపేద అయిన మొగులమ్మ కుటుంబానికి మాత్రం ఎలాంటి సహాయం అందకపోవడం బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆమె కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే ఎన్ఎంపీఎస్ పథకానికి మొగులమ్మ పేరును ఆన్లైన్లో దరఖాస్తు చేయనున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త ఫించన్లు మంజూరు కాకా పోవడంతో ఆమెకు ఫించన్ అందలేదని తెలిపారు.

## రేపటి నుంచి వాలీబాల్ పోటీలు: ఎస్.ఐ టీవీఆర్ సూరిలి




తేహెల్క న్యూస్:

మంగపేట మండల కేంద్రంలో రేపటి నుంచి ఉత్సాహభరితమైన ప్రారంభం కానుంది. ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఈ క్రీడా సంబరాలకు సంబంధించిన వివరాలను స్థానిక ఎస్.ఐ టీవీఆర్ సూరి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మండలంలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు వారిలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ మైదానంలో ఈ టోర్నమెంట్ జరగనుంది. కేవలం ఆటల కోసమే




కాకుండా, సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యువతను చైతన్యపరచడం ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఇప్పటికే అనేక జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, ఇంకా ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈరోజు లేదా రేపు ఉదయం లోపు తమ జట్ల వివరాలను అందజేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఐ టీవీఆర్ సూరి పిలుపునిచ్చారు.

## ఘనంగా మా అనాధ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు

-ఇంతమంది అమ్మ ప్రేమను పొందడం దేవుడిచ్చిన గొప్ప వరం
-సర్పంచ్ మల్లు గారి పద్మ సేవారత్న నంది అవార్డు గ్రహీత ఆశ్రమ నిర్వాహకులు మల్లు గారి నరసయ్య గౌడ్

తేహెల్క న్యూస్:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వృద్ధాశ్రమంలోని తల్లులకు శాలువాలతో ఘనంగా సన్మానించి తల్లుల ఆశీర్వాదం సర్పంచ్ మల్లుగారి పద్మ మా అనాధ ఆశ్రమం నిర్వాహకులు మల్లు గారి నర్సా గౌడ్ పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలని తల్లి ఉంటే సర్వస్వం ఉన్నట్టేనని ప్రతి తల్లి అవసాన దశలో ఉన్నప్పుడు అందరూ సేవ చేస్తేనే తల్లి రుణం తీర్చుకున్న వారం అవుతామని తల్లికి ఎంత




సేవ చేసినా తల్లి రుణం తీరదని కొనియాడారు.

## బోధన్ గోశాల కమిటీ సభ్యులకు 39వేలు ఆర్థిక సహాయం

-బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో

తేహెల్క న్యూస్:

నిజామాబాద్ జిల్లా బోధన్ ఏకచక్రశ్వర గోశాలలో గత కొన్ని రోజుల క్రితం సుమారుగా 4 లక్షల విలువ చేసే గడ్డి కట్టలు (పశుగ్రాసం) దగ్ధమైంది. పశుగ్రాసం దగ్ధమైన విషయం తెలుసుకుని బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సామాజిక సేవకుడు, రక్తదాన ఫౌండర్ ,గోమాత సేవకుడు సితలే రమేష్ ఫోన్ వాట్సాప్ స్టేటస్ ద్వారా గో సేవకులు వారి స్నేహితుల ద్వారా పోతంగల్ కోటగిరి బీర్కూర్ మిత్ర బృందం పాడి రైతుల సహకారంతో నగదుగా 39వేల రూపాయలు బోధన్ గోశాల కమిటీ సభ్యులకు అందజేశారు. ఆరు వందల యాభై గడ్డి కట్టలను విరాళంగా గోశాలకు అందజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసిన వారితోపాటు గడ్డిని విరాళంగా అందజేసిన యువకులకు బోధన్ ఏక చక్రేశ్వర గోశాల కమిటీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు నేపాల్ సింగ్ (జీవన్ ఎలాక్ట్రికల్స్) గోసేవకులు సురేష్ ఈనాని, శ్రీనివాస్,



చరణ్, ఆయిల్ శివ,సోలపూర్ శివ,దత్తు పటేల్ ,ప్రవీణ్ గౌడ్, సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ధరల పెంపుపై ప్రకటన..



### -బ్రిటానియా కంపెనీ షేర్ల పతనం

ఇక 2025-26 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో తమ నికర లాభాం 21.2 శాతం మేర పెరిగి రూ.678 కోట్లకు చేరినట్టు కూడా కంపెనీ నిన్న ప్రకటించింది. యూఎస్-ఇరాన్ యుద్ధ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంలో తమపై ఉండదని కూడా బ్రిటానియా వెల్లడించింది. ఇక ఈక్విటీ షేర్లపై కంపెనీ రూ.90.50 డివిడెండ్‌ను ప్రకటించింది. మొత్తం రూ.407.88 కోట్లను షేర్ హోల్డర్‌లకు పంపిణీ చేసినట్టు కూడా పేర్కొంది. మరో ఎఫ్ఎమ్‌సీజీ దిగ్గజం డాబర్ ఇండియా కూడా తమ ఉత్పత్తుల ధరలు పెంచే విషయమై ఆలోచిస్తున్నట్టు జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. 4 శాతం మేర ధరల పెంపుపై యోచిస్తున్నట్టు సమాచారం. ముడి సరకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో డాబర్ ఇండియా ధరల పెంపుపై యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

# 'స్మార్ట్' గా ఆలోచిస్తే గృహ రుణాల్లో బోలెడు ఆదా

**చెల్లింపు కాలపరిమితి**

గృహ రుణాలు తీసుకునేటప్పుడు చెల్లింపు కాలపరిమితి కూడా ముఖ్యమే. ఈ కాలపరిమితి చెల్లింపు సామర్థ్యాన్ని బట్టి వీలైనంత వరకు తక్కువగా ఉండడమే మంచిది. రుణ చెల్లింపుల కోసం ఎక్కువ కాలపరిమితిని ఎంచుకోవడం వల్ల ఈఎంఐల భారం తగ్గినా, ఆఖరికి చూస్తే వడ్డీ చెల్లింపుల భారం భారీగా ఉంటుంది. ఒకవేళ ఎక్కువ కాలాన్ని ఎంచుకున్నా, బోనసలు లేదా ఏవైనా ఆస్తుల అమ్మకం ద్వారా పెద్దమొత్తంలో లాభా లు వస్తే ఆ మొత్తాన్ని గృహ రుణ ముందస్తు చెల్లింపులకు ఉపయోగించండి. దానివల్ల హోమ్ లోన్ త్వరగా తీరిపోవడంతో పాటు వడ్డీల భారమూ తగ్గుతుంది.

**ఉదాహరణ:** ఒక వ్యక్తి 8 శాతం వడ్డీ రేటుతో రూ.కోటి గృహ రుణంగా తీసుకున్నాడనుకుందాం. ఈ రుణాన్ని 15 సంవత్సరాల్లో చెల్లిస్తే నెలకు రూ.95,600 చొప్పున గడువు పూర్తయ్యే సరికి చెల్లించే వడ్డీ మొత్తం రూ.72 లక్షలు అవుతుంది. అదే 25 ఏళ్ల చెల్లింపు కాల పరిమితిని ఎంచుకుంటే నెలకు రూ.77,200 ఈఎంఐ చొప్పున పాతికేళ్లలో అతను చెల్లించే వడ్డీ మొత్తమే రూ.1.32 కోట్లు అవుతుంది. ఇక్కడ 15 సంవత్సరాల కాలపరిమితిలో ఈఎంఐల భారం ఎక్కువగా అనిపించినా, వడ్డీగా చెల్లించే మొత్తం రూ.72 లక్షలు మాత్రమే. అదే పాతికేళ్ల చెల్లింపును ఎంచుకుంటే ఈఎంఐల భారం తగ్గినా, వడ్డీ చెల్లింపుల భారం మాత్రం అసలును మించిపోయింది.

**స్థోమతకు తగ్గట్టే రుణాలు**

ఇటీవల గృహ రుణాల మార్కెట్లోనూ పోటీ పెరిగింది. దీంతో మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వ్యక్తుల వివరాలు సేకరించి మా దగ్గర తీసుకుంటే.. మీ వార్షిక ఆదాయం కంటే ఐదారు రెట్లు గృహ రుణంగా ఇస్తామని బ్యాంకులు, హెచ్ఎ?ఫసీలు ఊదరగొడు తుంటాయి. చూసేందుకు ఈ ఆఫర్లు ఆకర్షణీయంగానే ఉంటాయి. గృహ రుణాలను ఎప్పుడు అర్హతను బట్టిగాక, చెల్లింపు స్థోమతను బట్టి



తీసుకోవాలి. నెలవారీ ఖర్చులు, ఇప్పటికే ఉన్న రుణ చెల్లింపులు, జీవిత అవసరాలు, పిల్లల చదువులు, రిటైర్మెంట్ పొదుపు-పెట్టుబడులు, అత్యవసర ఖర్చుల కోసం చేసే పొదుపు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే గృహ రుణం ఎంత తీసుకోవాలి అనే విషయం నిర్ణయించుకోవాలి. ఈఎంఐ చెల్లింపుల భారం నెలవారీ నికర ఆదాయంలో 35 నుంచి 40 శాతం మించకుండా చూసుకుంటే మంచిది. అంతకుమించితే మాత్రం ఊహించని ఖర్చులు తలెత్తినప్పుడు తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**సహ రుణ గ్రహీత**

ఒక్కోసారి ఇల్లు లేదా ఫ్లాట్ కొనేందుకు అవసరమైనంత స్థాయిలో మనకు గృహ రుణం లభించకపోవచ్చు. అలాంటప్పుడు కుటుంబ సభ్యులో నెలవారీ ఆదాయం ఉన్న ఎవరో ఒకరిని సహ రుణ గ్రహీతగా (కో బారోయర్) ఎంచుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రుణ అర్హత పెరగడంతో పాటు మంచి ప్రాపర్టీ కొనుక్కునే అవకాశం ఏర్పడుతుంది. రుణ చెల్లింపుల భారం ఇద్దరి మీద ఉంటుంది కాబట్టి ఈఎంఐల చెల్లింపుల భారమూ తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల కో బారోయర్లు ఇద్దరికీ పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరు ఈఎంఐల చెల్లింపుల్లో విఫలమైనా, ఆ ప్రభావం ఇద్దరి క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది.

**ఎంపికలో జాగ్రత్తలు**

కొనే ఇంటిని ఎంపిక చేసుకునేటప్పుడు ధరలు బేరీజు వేసుకున్నట్టే, గృహ రుణా లు తీసుకునేటప్పుడు అనేక విషయాలు జాగ్రత్తగా గమనించాలి. ముఖ్యంగా వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీపేమెంట్ చార్జీలు, రుణ చెల్లింపు కాలపరిమితులను క్షుణ్ణంగా పోల్చి చూసుకోవాలి. వడ్డీ రేటు అర శాతం తగ్గినా, దీర్ఘకాలంలో వడ్డీ రూపంలో చాలా ఆదా అవుతుంది. వడ్డీ రేటులో కూడా ఫిక్స్‌డ్ లేక ఫ్లోటింగ్ వడ్డీ రేటా అనేది ముందే నిర్ణయించుకోవాలి. ఫ్లోటింగ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు మార్చినప్పుడల్లా మీ గృహ రుణ వడ్డీ రేటు మారుతుంది. అదే ఫిక్స్‌డ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించినా, బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు బదిలీ చేసేందుకు చాలా కాలం పడుతుంది. వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ చార్జీలతో పాటు ఖాతాదారులకు బ్యాంకు సకాలంలో అందించే సేవలు కూడా ముఖ్యమే.

**రుణగ్రహీత బాధ్యత**

తీసుకున్న గృహ రుణాన్ని సకాలంలో చెల్లించడం రుణ గ్రహీత బాధ్యత. ఈఎంఐల చెల్లింపుల్లో ఏ మాత్రం విఫలమైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. పెనాల్టీలతో పాటు అధిక వడ్డీల భారం పడుతుంది. వీటన్నిటికంటే పెద్ద నష్టం ఈఎంఐ ల చెల్లింపుల్లో ఏ మాత్రం ఆలస్యమైనా అది ఆయా వ్యక్తుల క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది. క్రెడిట్ స్కోరు దెబ్బతింటే కొత్త రుణాలు లేదా క్రెడిట్ కార్డులు తీసుకోవడం కష్టమవుతుంది. దీర్ఘకాలం పాటు ఈఎంఐలు చెల్లించ లేకపోతే బ్యాంకు ఆ ఇల్లు లేదా ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకుని, తన బకాయిలు రాబట్టుకుంటుంది. ఇలాంటి పరిస్థితి రాకూడద నుకుంటే గృహ రుణాలు తీసుకునే వ్యక్తులు కనీసం 6 నుంచి 12 నెలల ఈఎంఐలకు సరిపడా అత్యవసర ఫండ్ ఏర్పాటు చేసుకోవాలి. చెల్లింపుల్లో తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడితే బ్యాంకులకు ముందుగానే తెలియజేయడడం మంచిది. అలాంట ప్పుడు ఖాతాదారుడి ట్రాక్ రికార్డు ఆధారంగా బ్యాంకులు కూడా ఈఎంఐ చెల్లింపుల్లో కొంత ఊరట కల్పించే అవకాశం ఉంది.

---

# స్పోర్ట్స్

## ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ పెద్ద వికెట్‌గా మారాడు

**ఇంటర్నెట్ డెస్క్:** యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లోనూ అదరగొడుతున్నాడు. 15 ఏళ్ల కుర్రాడి వికెట్ తీయడం కోసం ప్రపంచ మేటి బౌలర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వైభవ్ వికెట్ తీయగానే పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. గత మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ జెమీసన్.. వైభవ్‌ను ఔట్ చేశాక అతిగా సెలబ్రేట్ చేసుకున్నాడు. అతడిపై బీసీసీఐ చర్యలు కూడా తీసుకుంది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బౌలర్ సిరాజ్ కూడా వైభవ్ వికెట్ తీశాక గట్టిగా అరుస్తూ సంబరాలు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ ఈ విషయంపై స్పందించాడు. 'అప్పుడు కేల్ జెమీసన్.. ఇప్పుడు మహ్మద్ సిరాజ్.. ఈ ఇద్దరూ ఎంతో అనుభవం ఉన్న పేసర్లు. ఇలాంటి ప్రపంచ మేటి బౌలర్లు వైభవ్ వికెట్ తీసిన తర్వాత అతిగా సంబరాలు చేసుకోవడం చూస్తుంటే.. ఐపీఎల్‌లో15 ఏళ్ల కుర్రాడు ఎంత పెద్ద వికెట్‌గా మారాడో అర్థమవుతోంది. ఇది వైభవ్ సూర్యవంశీ కష్టానికి, ప్రతిభకు దక్కిన గుర్తింపు' అని కైఫ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నాడు.





**అరుదైన ఘనత..**

గుజరాత్ టైటాన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ 77 పరుగుల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ సిక్సర్ల పిడుగు వైభవ్.. ఓ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 100 సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. కేవలం 29 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని చేరుకోవడం విశేషం. 514 బంతుల్లోనే 100 సిక్సర్ల మార్క్‌ను అందుకుని మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.

---

## విజయ్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో సీఎస్కే స్టార్ బౌలర్..

### - అశ్విన్ 'ఎక్స్' పోస్ట్ వైరల్




**ఇంటర్నెట్ డెస్క్:** తమిళనాడు ముఖ్యమంత్రిగా సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఎక్స్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రమాణస్వీకారం వేడుకలో విజయ్ భద్రతా సిబ్బందిలో ఒకరు సీఎస్కే స్టార్ బౌలర్ అన్షుల్ కాంబోజ్‌లాగే ఉన్నాడంటూ అశ్విన్ సరదాగా పేర్కొన్నాడు. దీంతో దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు తలపడుతున్నాయి. 'డ్యూటీ ఎప్పుడూ ముందే ఉండాలి. కానీ సీఎస్కే-ఎల్ఎస్‌జీ వంటి కీలక మ్యాచ్ రోజు ఇలా సెక్యూరిటీ డ్యూటీలో ఉండటం సబబు కాదు. ఇది మ్యాచ్ డే.. వెంటనే క్యాబ్ ఎక్కి చెపాక్‌కు చేరుకో అన్షుల్ కాంబోజ్' అంటూ అశ్విన్ సరదాగా పోస్ట్ పెట్టాడు. ఆ ట్వీట్ పెట్టిన కాసేపటికే నెటిజన్లు తెగ షేర్లు చేస్తున్నారు. 'నిజంగానే అన్షుల్ లాగే ఉన్నాడు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు చెపాక్ స్టేడియం వేదికగా సీఎస్కే-ఎల్ఎస్‌జీ జట్లు తలపడుతున్నాయి. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న సీఎస్కేకు ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిందే. అయితే టాస్ ఓడిన లఖ్‌నవూ బ్యాటింగ్ చేస్తోంది. ఈ వార్త రాసే సమయానికి.. 15 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. జోస్ ఇంగ్లిస్(85) హాఫ్ సెంచరీ చేశాడు. చెన్నై బౌలర్ ఓవర్టన్ 3 వికెట్లతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో అన్షుల్ కాంబోజ్ ఒక వికెట్ పడగొట్టాడు.

## జోష్ ఇంగ్లిస్ హాఫ్ సెంచరీ..

### - సీఎస్కే టార్గెట్ ఎంతంటే?



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. సీఎస్కేకి 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఎల్ఎస్‌జీ ఓపెనర్ జోష్ ఇంగ్లిస్(85; 33 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సలు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అక్కడ అసలైన ఆనందం కనిపించింది.. రావి రమేష్ భూటాన్ యాత్ర విశే ఆఖరిలో షాబాజ్ అహ్మద్(43లి; 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సలు) దూకుడుగా ఆడాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. మిచెల్ మార్ష్(10), నికోలస్ పూరన్(1), రిషబ్ పంత్(15), మార్క్‌రమ్(6), అక్షత్ రఘువంశీ(18), హిమ్మత్ సింగ్(17), షమి(0) వెనువెంటనే పెవిలియన్ చేరాడు. సీఎస్కే బౌలర్లలో జెమీ ఓవర్టన్ 3 వికెట్లతో చెలరేగాడు. అన్షుల్ కాంబోజ్ 2, నూర్ అహ్మద్ 1 వికెట్ పడగొట్టారు.

## ‘భరతనాట్యం 2: మోహినీయాట్టం’ ( నెట్ ఫ్లిక్స్) మూవీరివ్యూ!



మలయాళంలో డార్క్ కామెడీ నేపథ్యంలో గతంలో ‘భరతనాట్యం’ అనే సినిమా వచ్చింది. ఆ సినిమాకి సీక్వెల్ గా రూపొందినదే ‘భరతనాట్యం 2: మోహినీ యాట్టం’. కృష్ణదాస్ మురళి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సైజూ కురుప్ .. సూరజ్ వెంజరమూడు ప్రధానమైన పాత్రలను పోషించారు. ఏప్రిల్ 10వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 8వ తేదీ నుంచి ‘నెట్ ఫ్లిక్స్’లో తెలుగులోను స్ట్రీమింగ్ అవుతోంది.

భరతన్ నాయర్ చనిపోవడంతో, పెద్ద కొడుకైన శశిధరన్ (సైజూ కురుప్)పై కుటుంబ బాధ్యత పడుతుంది. తన తండ్రికి మరో ఫ్యామిలీ ఉందని తెలుసుకున్న శశిధరన్, ఆ కుటుంబాన్ని కూడా సెటిల్ చేయవలసిన బాధ్యత తనపై ఉందని భావిస్తాడు. తన పిన్ని అయిన రుక్మిణికీ .. ఆమె కొడుక్కి వాళ్ల ఊరులోనే కొత్తగా ఒక ఇల్లు కట్టించి ఇస్తాడు. వాళ్లను ఆ కొత్త ఇంట్లో దిగబెడతాడు. ఆ సమయంలోనే, ఆ విలేజ్ కి చెందిన గోవిందరాజన్ (సూరజ్ వెంజరమూడు) వచ్చి వాళ్లను కలుస్తాడు.

గోవింద రాజన్ ఆ ఊరులోని మోహినేశ్వరి ఆలయాన్ని గురించి ప్రస్తావిస్తాడు. భరతన్ .. తాను .. బేబీ కలిసి ఆ ఆలయాన్ని నిర్మించామనీ, ఆ నకిలీ టెంపుల్ ద్వారా ఆస్తులు సంపాదించామని చెబుతాడు. అయితే ఇప్పుడు ఆ నిజం బయటపడే ప్రమాదం పొంచి ఉందనీ, అందువలన భరతన్ పై ఆ నేరాన్ని తోసేయాలని నిర్ణయించుకున్నామని అంటాడు. చనిపోయిన భరతన్ కి చెడ్డ పేరు తీసుకురావొద్దని వాళ్లంతా కోరతారు. అయితే 75 లక్షలు ఇస్తే, ఈ కేసు పరిష్కారమవుతుందని చెబుతాడు. శశిధరన్ వాళ్లంతా కూడా అంత డబ్బు ఎక్కడి నుంచి సర్దుబాటు చేయాలా అనే ఆలోచనలో పడతారు.

అయితే వాళ్ల ఇబ్బందిని అర్థం చేసుకోకుండా గోవిందరాజన్ టార్చర్ చేయడం మొదలుపెడతాడు. ఒకానొక సందర్భంలో శశిధరన్ కుటుంబ సభ్యుల చేతిలో అతను చనిపోతాడు. గోవిందరాజన్ మేనల్లుడికి తెలియకుండా అతని శవాన్ని మాయం చేయడానికి వాళ్లు ఎలాంటి ప్రయత్నాలు చేస్తారు? ఎలాంటి పరిస్థితులను ఎదుర్కుంటారు? అనేది కథ.

అనుకోకుండా ఒక హత్య చేసిన శశిధరన్ కుటుంబ సభ్యులు, ఎవరికీ తెలియకుండా ఆ శవాన్ని అక్కడి నుంచి మాయం చేయాలని నిర్ణయించుకుంటారు. అందుకోసం వాళ్లు పడేపాట్ల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. పిన్ని కుటుంబాన్ని ఆదుకోవడానికి గాను ఆమె ఊరుకు తన కుటుంబంతో వెళ్లిన కథానాయకుడు అక్కడ ఎలా చిక్కుబడ్డాడు అనే అంశమే ఈ కథంలో ప్రధానమైనదిగా కనిపిస్తుంది.


ఒక విలేజ్ .. ఒక కుటుంబం .. వాళ్లకి ఎదురైన సమస్యకి కారణమైన మరికొన్ని పాత్రలతో దర్శకుడు ఈ కథను నడిపించాడు. పాత్రలన్నీ కూడా ఒక పరిధిలో సంచరిస్తూ ఉంటాయి. ప్రతి పాత్రను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ పాత్రల స్వరూప స్వభావాల విషయంలో దర్శకుడు ఎంత క్లారిటీతో ఉన్నాడనే విషయం అర్థమవుతుంది. స్క్రిప్ట్ పెర్ఫెక్ట్ గా ఉండటంతో, కామెడీ టచ్ కరెక్ట్ గా వర్కౌట్ అయింది. ఒక వైపున గోవిందరాజన్ కోసం పోలీసులు వెదుకుతుంటే, మరొక వైపున అతను దాచిన డబ్బుకోసం భాగస్థులు వెతుకుతుంటారు. ఈ రెండు అంశాల చుట్టూ తిరిగే పాత్రల హడావిడి ఆడియన్స్ కి వినోదాన్ని పంచుతుంది.

గోవిందరాజన్ శవాన్ని ఎలా వదిలించుకుంటారు? అతను దాచిన డబ్బు ఏమౌతుంది? అనేవి ఆడియన్స్ ఈ కథను చివరివరకూ ఫాలో అయ్యేలా చేస్తాయి.శశిధరన్ .. అతని తల్లి .. గోవిందరాజన్ .. అతని మేనల్లుడి పాత్రలు ప్రధానమైన బలంగా కనిపిస్తాయి. గోవిందరాజన్ శవం విషయంలో తమని భయపెట్టాలనుకున్న అతని మేనల్లుడిని తమ వైపుకు తిప్పుకోవడానికి శశిధరన్ ఫ్యామిలీ ఆడిన డ్రామా ఈ సినిమాలో హైలైట్ గా నిలుస్తుంది. కథలోని ట్విస్టులు ఎప్పటికప్పుడు ఆడియన్స్ ను మరింత ఉత్సాహపరుస్తూ వెళ్లడం బాగుంది.

కథ .. స్క్రీన్ ప్లే .. పాత్రలను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. బబ్లూ ఫొటోగ్రఫీ .. కిలి నేపథ్య సంగీతం .. షఫీక్ ఎడిటింగ్ కంటెంట్ కి మరింత బలాన్ని ఇచ్చాయి. కథకి తగిన లొకేషన్స్ మరింతగా కనెక్ట్ చేస్తాయి. ఎక్కడా ఎలాంటి లూజ్ సన్నివేశాలు లేకుండా, మొదటి నుంచి చివరివరకూ వినోదాన్ని పంచే సినిమా ఇది.

# పెద్ది ట్రైలర్ కు ముహూర్తం ఫిక్స్...

**-సౌత్ లో కాదు, నార్త్ లో!**
**-భోపాల్‌లో గ్రాండ్‌గా ‘పెద్ది’ ట్రైలర్ లాంచ్ ఈవెంట్**
**-మే 16న జరగనున్న వేడుకలో ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్**
**-రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న స్పోర్ట్స్ డ్రామా**
**-ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న సినిమా విడుదల**
**-క్రికెటర్‌గా, పహిల్వాన్‌గా రామ్ చరణ్ విభిన్న పాత్ర**




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘పెద్ది’. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్ వెలువడింది. సినిమా ట్రైలర్‌ను మే 16న భోపాల్‌లో అత్యంత వైభవంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

ఈ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. హీరో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు దర్శకుడు బుచ్చి బాబు, నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, సుకుమార్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్ కబురు సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ‘పెద్ది’ రూపొందుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ క్రికెటర్, రెజ్లర్ (పహిల్వాన్) రెండు విభిన్న క్రీడలకు సంబంధించిన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ‘చికిరి చికిరి’ పాట, టీజర్‌లో చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, పుట్టినరోజున విడుదల చేసిన ‘పెద్ది పహల్వాన్’ క్లిప్‌లో ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, కుస్తీ లుక్ అందరినీ ఆకట్టుకుంది.

ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతి హాసన్‌తో రామ్ చరణ్‌కు ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. ‘పెద్ది’ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న విడుదల కానుంది. జూన్ 3న ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.

# ‘ఫిదా’లో ‘భానుమతి’ పాత్ర కోసం ఆరు నెలల టైమ్ అడిగిన సాయి పల్లవి

**‘ఫిదా’ ఆఫర్ వచ్చేసరికి జార్జియాలో ఎంబీబీఎస్ చదువుతున్న సాయి పల్లవి**
**సినిమా కోసం దర్శకుడు శేఖర్ కమ్ములను ఆరు నెలలు టైమ్ అడిగిన వైనం**
**తెలంగాణ యాస నేర్చుకుని, సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పుకున్న సాయి పల్లవి**
**భానుమతి పాత్ర కోసం ఆమె డెడికేషన్**
**సినిమా విజయంలో కీలక పాత్ర**



‘ఫిదా’ సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి సాయి పల్లవి. ఆమె పోషించిన భానుమతి పాత్ర ఎంతగా ఆకట్టుకుందో తెలిసిందే. అయితే, ఆ పాత్ర అంతగా పండటం వెనుక ఆమె అంకితభావం, పట్టుదల ఉన్నాయి. దర్శకుడు శేఖర్ కమ్ముల ‘ఫిదా’ కథతో సంప్రదించినప్పుడు, సాయి పల్లవి జార్జియాలో ఎంబీబీఎస్ చివరి దశలో ఉన్నారు. సినిమా చేయడానికి వెంటనే అంగీకరించినప్పటికీ, తన చదువు పూర్తి చేయడానికి ఆరు నెలల సమయం కావాలని దర్శకుడిని కోరారు. ఆమె నిబద్ధతను అర్థం చేసుకున్న శేఖర్ కమ్ముల అందుకు అంగీకరించారు. 2016లో డిగ్రీ పూర్తి చేసుకుని వచ్చిన సాయి పల్లవి, ఆ తర్వాత ‘ఫిదా’ కోసం సిద్ధమయ్యారు. తమిళనాడుకు చెందిన ఆమెకు తెలంగాణ యాసలో మాట్లాడటం పెద్ద సవాలుగా మారింది.

సాధారణంగా ఇతర భాషా నటీమణులకు డబ్బింగ్ ఆర్టిస్టులు గాత్రదానం చేస్తారు. కానీ, సాయి పల్లవి తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల సహాయంతో తెలంగాణ యాసలోని నుడికారాలను, ఉచ్ఛారణను ఓపికగా నేర్చుకున్నారు. డబ్బింగ్ సమయంలో ఎన్నో తప్పులు చేసినా, పట్టుదలతో మళ్లీ మళ్లీ ప్రయత్నించి భానుమతి పాత్రకు ప్రాణం పోశారు. ఆమె సొంత గొంతుతో పలికిన సంభాషణలకు థియేటర్లలో విశేష స్పందన లభించింది. ఈ డెడికేషనే ఆమెను తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ చేసింది.

# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి

**- శోభిత ధూళిపాళ**
**-మనల్ని మనం గౌరవించుకోవడం ముఖ్యమన్న శోభిత**
**-మహిళలు ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని సూచన**
**-అప్పుడే మహిళలు సమాజంలో ఎత్తుకు ఎదుగుతారని వ్యాఖ్య**



సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది. శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com